ntnews.com

# కొల్లాపూర్
నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

11

నమస్తే తెలంగాణ
సోమవారం 27 నవంబర్ 2023

## బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు ఖాయం



సంపట్రావుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

వీపనగండ్ల, నవంబర్26: కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్‌లోకి గౌడ సంఘం నాయకులు

- మరో 60మంది ఎమ్మెల్యే బీరం సమక్షంలో చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన గౌడ సంఘం నాయకులతో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, నవంబర్ 26: కొల్లాపూర్ తాలూకా గౌడ సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలువనున్న బీరానికి తమ మద్దతు ప్రకటించారు. సంఘం తాలూకా అధ్యక్షుడు ఆదిరాల యాదన్నగౌడ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు కాటం రవికుమార్ ఆధ్వర్యంలో వేర్వేరు చోట్ల 60మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం కారెక్కారు. కొల్లాపూర్ మండలం సింగవట్నంలో యాదన్నగౌడ్‌తో పాటు గౌడ సంఘం నాయకులు బొల్లారం బాలాగౌడ్, మాచుపల్లి వడ్డెసత్యం, ఆదిరాల సుదర్శన్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, రాంబాబునాయుడు, రవీందర్‌గౌడ్, రామోహ్మన్‌గౌడ్, బాలకుట్టితో పాటు మరో 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే పట్టణంలో క్యాంప్ కార్యాలయంలో కొల్లాపూర్ తెలుగు యువత మండల అధ్యక్షుడు కాటం రవికుమార్‌తో పాటు మరో 30మంది యువకులు బీరం సమక్షంలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలను కప్పి సాదరంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్డ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

## పోలీస్ వాహనంపై దాడి: నిందితుల అరెస్టు

కొల్లాపూర్, నవంబర్ 26: ఈనెల 23వ తేదీ రాత్రి అమరగిరి గ్రామానికి వెళ్లే రోడ్డులో స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యాలాద్రి తన సిబ్బందితో ప్రభుత్వ వాహనంలో వెళ్తుండగా, అడ్డగించి దాడిచేసి, అద్దాలు పగులగొట్టిన కేసులో నిందితులను శనివారం సాయంత్రం అరెస్ట్ చేసి, స్థానిక కోర్టులో హాజరుపరిచినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ బిట్టు మోహన్‌కుమార్ తెలిపారు. నిందితుల్లో ఎల్లూరుకు చెందిన టైలర్ శ్రీనివాస్‌గౌడ్, ముక్కిడిగుండానికి చెందిన శారద లోకేశ్, కాటమోని జగదీశ్వర్ ఉన్నారు. అలాగే అదేరోజు రాత్రి అమరగిరి రోడ్డులో వాహనంలో మద్యం తరలిస్తున్నారన్న సమాచారంతో తనిఖీ కోసం వెళ్లిన ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి (డివిజనల్ పంచాయితీ అధికారి)కంది వెంకటేశ్వర్లు వాహనాన్ని తనిఖీ చేసి మద్యంను గుర్తించారు. సదరు వాహనాన్ని మద్యంతో సహా నిందితుడు హుజూర్‌శ్రీను(మొలచింతపల్లి) పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా ఎఫ్ఎస్టీ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదుతో కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వివరించారు. ఈ కేసులోనూ మొలచింతపల్లికి చెందిన హుజూర్ శ్రీను, వెంకటయ్య, తిప్పశివశంకర్‌ను అరెస్ట్ చేసి శనివారం సాయంత్రం స్థానిక కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ మోహన్‌కుమార్ తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

పాన్‌గల్, నవంబర్26: మండలపరిధిలోని దవాజీపల్లి సమీపంలో మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై వేణు తెలిపిన వివరాలు.. మండలంలోని జమ్మాపూర్‌కు చెందిన బోయినిరాజు(40) హైదరాబాద్‌లో మేస్త్రీ పని చేస్తున్నారు. ఇటీవల జమ్మాపూర్ వచ్చారు. ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ వెళ్లేందుకు టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై బయలుదేరాడు. దవాజీపల్లి సమీపంలో రోడ్డు పక్కన రాయిని ఢీకొనడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి చిన్నరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వేణు తెలిపారు.

# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కోడేరు, వీపనగండ్ల మండలాల్లో ఎన్నికల ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేత, మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కోడేరు/ చిన్నంబావి, నవంబర్ 26: తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధి పనులు మీ కళ్ల ముందు కనిపిస్తున్నాయని, మళ్లీ అవకాశం కల్పిస్తే కొల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కోడేరులో ఆదివారం వివిధ వర్గాల నాయకులు ప్రజలను కలిసి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. మండలకేంద్రంలోని పలు వ్యాపార సముదాయాలు, సీపీఎం పార్టీ నాయకులను కలిసి తనకు మద్దతు తెలుపాలని కోరారు. వారు సమ్మతించారు.

***కాంగ్రెస్ నాయకుల మద్దతు..***

బీరానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, రిటైర్డ్ ఎంఈవో విష్ణు, రిటైర్డ్ ఉపాధ్యాయులు డి.కృష్ణారెడ్డి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. గతంలో పని చేసిన నాయకులు తీరు నచ్చలేదని, కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి బీరం గెలుపునకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు తమను పట్టించుకోకపోవడంతో ఈనిర్ణయం తీసుకున్నామన్నారు. తమతో పాటు తమవెంట ఉండే కార్యకర్తలతో మాట్లాడి, వారిని ఒప్పించి ఓటు వేయిస్తామన్నారు. అలాగే ముత్తిరెడ్డిపల్లికి చెందిన బీజేపీ నాయకులు శరత్‌చంద్రారెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే బీరం సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మెన్ చిన్నారెడ్డి, డైరెక్టర్లు జగన్‌మోహన్‌రెడ్డి ,నరసింహారెడ్డి, తాలూకా నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు బద్దుల శేఖర్‌యాదవ్, సర్పంచు వెంకటస్వామి, మాజీ సర్పంచు అంజన్ గౌడ్, రాజారెడ్డి పాల్గొన్నారు.



అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు శరత్‌చంద్రారెడ్డికి పార్టీ కండువా కప్పుతున్న బీరం

### కాంగ్రెస్ పాచికలు విఫలం

చిన్నంబావి, నవంబర్ 26: మండలంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు ఆగడంలేదు. దీంతో తమ పార్టీ కార్యకర్తలను నిలుపుకోవడానికి మండల నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించడం లేదు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంగినేని అభిలాశ్ రావు ఆధ్వర్యంలో వెంకటంపల్లికి చెందిన పగిడాల మనోహర్, ఎంపీపీ సోమేశ్వరమ్మ, సర్పంచ్ గోవింద శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెదమూరుకు చెందిన సత్యం నాయుడు, కేతపాగ శివకృష్ణ మాదిగ, చంద్రమౌళి కొల్లాపూర్ వెళ్లి, బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై మండలంలో పలువురు చర్చించుకోవడం కనిపించింది. కార్యక్రమంలో అశోక్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, శరత్ కుమార్, సంకటి మద్దిలేటి సతీశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగాబీఆ ర్ఎస్ఎని ్నకలప్రచా రం

- అభివృద్ధి ప్రదాత బీరాన్ని మరోసారి గెలిపించండి
- ఇంటింటి ఎన్నికల ప్రచారంలో గులాబీ దళం

కొల్లాపూర్, నవంబర్ 26: కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని మరోసారి ఆదరించేందుకు కారుగుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ఆదివారం పట్టణంలో పలు వార్డుల్లో కౌన్సిలర్లు, వార్డుల బీఆర్ఎస్ ఇన్‌చార్జిలు ఓటర్లను అభ్యర్థించారు. పట్టణంలో ప్రచారం హోరెత్తించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డుల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఒకటో వార్డులో పార్టీ ఇన్‌చార్జి పసుల సుజాత నేతృత్వంలో మహిళలు భారీగా ప్రచారంలో పాల్గొన్నారు. గులాబీల జెండలే రామక్కా.. పాటకు మహిళలతో కలిసి సుజాత స్టెప్పులేశారు. చుక్కాయపల్లిలో 2వ వార్డు కౌన్సిలర్ బడా అనిత రమేశ్‌యాదవ్, 3వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి కుమ్మరి శేఖర్, నాయకులు పస్పుల రామకృష్ణ, సూర్యప్రకాశ్ తదితరులు బీరానికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. 4వ వార్డులో కౌన్సిలర్ పస్పుల కృష్ణ, 5వ వార్డులో పేపర్ పాష, 6వ వార్డులో కట్టాశ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, కోట్ల రాఘవేందర్, 7వ వార్డులో ఎల్ఐసీ కురుమయ్యయాదవ్, 8వ వార్డులో మున్సిపల్ కోఆప్షన్‌సభ్యుడు బండల వెంకటస్వామి, 9వ వార్డులో మాజీ వైస్ ఎంపీపీ ఆహ్మద్‌ఘోరీ, గోపాలమల్లయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. 10వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి ఎల్ఐసీ పాష, 11వవార్డులో కౌన్సిలర్ బొరెల్లి కరుణమహేశ్, 12వ వార్డులో కౌన్సిలర్ హైమావతి ఎల్లాగౌడ్, 13వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాసులు, 14వవార్డులో నర్సింగరావుపల్లిలో కౌన్సిలర్ భోగ్యం చిట్టెమ్మరవీందర్, 15వవార్డులో కౌన్సిలర్ సత్యం యాదవ్, 16వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి తమటం వెంకటస్వామిగౌడ్, 17వ వార్డులో కౌన్సిలర్ కృష్ణమూర్తి, 18వ వార్డు కౌన్సిలర్ కర్నెఅలివేలవాసు, 19వ వార్డులో పార్టీ ఇన్‌చార్జి కిరణ్‌కుమార్‌శెట్టి, 20వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిచారి నాయకత్వంలో ఇంటింటి ప్రచారం విస్తృతంగా చేపట్టారు.



కొల్లాపూర్‌లోని 1వ వార్డులో పసుల సుజాత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ప్రచారం ముమ్మరం..**

పెద్దకొత్తపల్లి, నవంబర్ 26: మండల పరిధిలోని సాతాపూర్, వెన్నచర్ల, దేవుని తిరుమలాపూర్, పెద్దకొత్తపల్లి, పెద్దకారుపాముల తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే బీరం గెలుపు కోసం కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలో చేపట్టిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. మరోసారి బీరాన్ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



పాన్‌గల్ : దవాజీపల్లిలో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు